## వైద్యం

# స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు,
ఆయుర్వేదాచార్య.

సీ॥ సమభూతలంబులు, సమవిశాలములవ
రములు, నిర్మలములై, రమ్యములగు
నేకాలమందైన, యెద్దడి కెడమీని
ప్రచురజలస్ఫూర్తి, పరిపవిత్ర
వారోగ్యమార్గానుసారంబుగా, గట్ట
బడ్డ సుందరగేహపంక్తులెనగ
దేవమందిరములు దూరంబుగా
లాతెలు చెత్త అందాదులొప్పు
నుందలోవ్యాసవీథికాకలందు నందు
పొందువడ, వాడలకునిరుప్రక్కలందు
చల్లనగు నీడలొసంగు చెట్లులుండ
గట్టినపునంబు వానయోగ్యంబుగాదె
భరతదేశమందు బహుదెరంగుల నగ
రములు పట్టణములు గ్రామములును
కలవు వానిలోన గ్రామంబులన్ని వి
ధముల వాసమునకు దగి యొసంగు.

---

(1వ పేజీ తరువాయి)

క్రిప్‌సివిసి. దొడానీస్‌ప్రాంతాన్ని పరిహాయంగా రష్యా చేజిక్కించుకోగలిగి మార్గంకూడా లేకపోలేదు. గ్రీస్‌మాత్రం ఎన్నాళ్లు కిరీటధారిని భరించగలదు? బోల్షివిక్ ప్రవాహంలో అది ఆగివుండగలదా?

ఆవనులన్నీ జరిగితే, బ్రిటిష్‌వారితో రష్యాకు చెడినా, మరెవరితో రష్యాకు తగాదాఏర్పడినా, మూడవ ప్రపంచసంగ్రామంలో రష్యాకు మధ్యధరా సముద్రంలో భద్రపీఠం ఏర్పడగలదు.

### డీ వెలరా మహేంద్రజాలం!

ఐర్లండుకు రాజుకలడా లేడా అని మీమాంస ఐరిష్ పార్లమెంటులో బయలుదేరిందని వింటిమి (మా. గతవారం జగత్కథ). డీవెలరా యుక్తివల్ల ఐర్లండును పరతంత్ర స్వతంత్రంగా చేయగల్గినాడు. ఐర్లండుకు రాజు ఉండియు లేనివాడైనాడు. అతడవలంబించిన మహేంద్రజాలమేమిటనగా గత యుద్ధానంతరం ఐర్లండులో అల్లకల్లోలం జరిగిన పిదప, 1920 లో ఐర్లండుకు స్వపరిపాలనమిస్తూ, అల్‌స్టర్ అనబడు ఆరు జిల్లాలను వేరుపరుస్తూ బ్రిటిష్ పార్లమెంటు ఒకచట్టం చేసింది. ఐర్లండు జాతీయవాదులు సహాయనిరాకరణంచేశారు. ఐర్లండు ప్రజాప్రభుత్వాన్ని తామే కల్పనచేసుకున్నారు. దానిని అధికార్లు చేటాడినారు. లాభంలేకపోయింది. 1921 లో రాజీమార్గాలు జరిగినవి. 1922 డిసెంబర్ 6 న ఐర్లండుకొక కొత్తరాజ్యాంగం ఏర్పడింది. తరువాత దానిలో అనేకమార్పులు జరిగినవి.

1932 లో డీవెలరా ప్రభుత్వాన్ని చేబట్టగానే ఐర్లండును బ్రిటిష్‌రాజ్యంనుండి సంపూర్ణంగా స్వతంత్రంజేయుటానికి ఉద్యమించాడు. బ్రిటిష్‌రాజుకు భక్తివిశ్వాసాలను ఇకమీద ఐర్లండు పార్లమెంటు సభ్యులు ప్రకటించనక్కరలేదని శాసించాడు. 1921 ఒడంబడికప్రకారం ఏటేటా ఐర్లండు ఇంగ్లాండుకిచ్చే "భూమికవులు మొత్తము"లో వతుఖైరం ఇక చెల్లించేది లేదన్నారు. దీనికి జవాబుగా ఐర్లండునుండి ఇంగ్లాండుకు వెళ్లే సరుకులపై సుంకం పెంచింది బ్రిటిష్‌ప్రభుత్వం. ఐర్లండుప్రభుత్వం దానిని లెక్కచేయక పశుపాలకులకు ఎగుమతినిధినికల్పించి ప్రోత్సాహమిచ్చింది. కడపట, ఇంగ్లాండు దొడ్డి దిగుమతికి ప్రత్యేక సౌకర్యాన్ని ఐర్లండు కల్గించేటట్లు, ఐర్లండు సరుకులపై ఇంగ్లాండు ఒత్తిడి మానేటట్లు సమాధానం కుదిరింది.

1937 లో స్వతంత్ర ఐర్లండుకు ఒక కొత్తరాజ్యాంగాన్ని సిద్ధంచేయించి, డీవెలరా దానిని పార్లమెంటుచే ఆమోదింపజేశాడు. దీనిప్రకారం ఐర్లండు బ్రిటన్‌తో సంబంధంలేని స్వతంత్ర ప్రజారాజ్యం. ఇతే, బ్రిటిష్ అధినివేశ రాజ్యములతో సంప్రదించేటప్పుడు, వాటికన్నిటికీ విదేశాంగ వ్యవహారంలో ముఖ్యమైన ఒక రాజకీయచిహ్నంగా వుంటున్నట్టి బ్రిటిష్‌రాజుద్వారా వ్యవహరింపదగును అని ఒకచట్టాన్నికూడా ఐర్లండుపార్లమెంటు ఆమోదించింది. ఇందువల్ల ప్రజారాజ్యమైన ఐర్లండులో రాజుకు ఒకస్థానం కలగదమైనది-అది ఉండీ లేకుండెడి స్థానమైనప్పటికీ.

ఈ అక్షరాలు అచ్చుపడేలోపుగా బ్రిటిష్‌కిరీటి పార్లమెంటు సద్దేశించి ఒకపత్రాన్ని చదువుతాడు. అందులో అన్నీ అట్లీ అభిప్రాయాలేవుంటవి. అదే విధంగా, నేతిబీరకాయలోని నేయివలె ఐర్లండు రాజ్యాంగంలో రాజుకొక స్థానంకద్దు.

---


అనాథ శిశురక్షాలయ సహాయార్థం

**4—8—45** రాత్రి **10** గం॥ లకు

పురమందిరమున

రాజరాజేశ్వరి నాట్యమండలి

★ పాదుక ★

అర్ధంకి – సూరిబాబు – రాజేశ్వరి :: యింకా అందరూ అంతటివారే

ఎల్లరు అభిమానముంచి చేయూత నివ్వండి.


## పాలిసీ పోయింది

నెల్లూరు జిల్లాకోర్టు యూనియన్‌కంగు ఆఫీసులో గుమాస్తాగాయుండి చనిపోయిన జగర్లపూడి సుబ్బరామయ్యగారు నేషనల్ ఇన్సూరెన్సుకంపెని లిమిటెడ్ కలకత్తాలో చేసియుండిన భీమాపత్రము నెం. సి 85512 రు గల పాలసీ పోయినది. నెలలోపల సదరు పాలసీనిగురించి యేలాటి క్లయిములు ఆక్షేపణలు ఎవరివద్దనుండిగాని వారి హక్కులను తెల్పుతూ రానియెడల పాలసీనిగురించి ప్రస్తుతము అమలులో యుండు పద్ధతులు పూర్తిచేయబడును.

నెం. 7
కౌన్సిల్ హౌస్‌వీధి,
కలకత్తా.

కె. యం. నాయక్
మేనేజరు
నేషనల్ ఇన్సూరెన్సు
కంపెని లిమిటెడ్.

---

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
స్మాలు 130/1945

వాది: నేరెళ్ల వెంకటశెట్టి వగయిరాలు

ప్రతివాదులు: 2. షేకు కాదరుమొహిదీనసాహెబు 4. షేకు పార్వతీబీ 5. షేకు రోషిహయాబీబీ 7. షేకుఖాదర్‌బీబీ వురఫ్ ప్యారీబీబీ.

యీనెంబరువ వాదులు తండ్రిపేరటికి లేటు కావిగిరి షేకు మహమ్మద్ కాశింసాహెబు వ్రాసియిచ్చిన ప్రాంసరీనోటుమీదట్టి రు 173-13-3 లకు దావాచేసినందున 2,4,5,7, ప్రతివాదులకు దావానోటీసు నిమిత్తం తే 27-8-45 దికి వాయిదా వేయబడివున్నది. గనుక ఆదినం పగలు 11 గంటలకు 2,4,5,7, ప్రతివాదులకు గల ఆక్షేపణలను కోర్టులో తెలుపుకోవలసినది. లేనియెడల యెక్స్‌పార్టిగా తీర్మానింపబడునని ఇందువల్ల తెలియపరచడమయినది.

కె. చంద్రశేఖరం,
వాద్లు అడ్వకేటు

---


## పక్షవాతమునకు-

**PARALYSIS CURE (Regd)**

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్మల విముక్తంచేస్తుంది. దిగులు పడవలసిందేడు. వారం మందు రు 7-0-0.

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.



# THE WARDEN

**Insurance Co., Ltd.**

★

మళ్ళీ విజయము పొందినది.

**1944** సం॥లో వ్యాపారము అంతకు పూర్వముకన్న మించిపోయినది.

వ్యాపారము చేతికివచ్చినది రు .1,21,57000
వ్యాపారము వొప్పుకొన్నది రు 1,04,77000

ఈ రికార్డు వ్యాపారమువల్ల వార్డన్ కంపెనీని గొప్పకంపెనీలలో చేర్చబడవైనది

అధ్యక్షుడు
సర్. చినుభాయి మాధవలాల్ (బారొనెట్)

మేనేజింగ్ డైరెక్టరు
ఎస్. హెచ్. తక్కర్

ఏజన్సీ మేనేజరు
ఎమ్. సుందర్‌రాంషెట్టి

## దీ వార్డన్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్.,

"వార్డన్ గృహము" సర్. ఫెరోజిషా మెహతరోడ్డు, బొంబాయి.

★
కె. హనుమంతరావు,
ఇన్సుపెక్టరు.
రయిలురోడ్డు, నెల్లూరు.

మద్రాసుబ్రాంచి :
ఎమ్. రామారావు, B. A. B. L.
బ్రాంచిమేనేజరు.
79. AB. తంబుచెట్టివీధి,
జి. టి. మద్రాసు.
★

★
జనరల్ కమర్షల్ ఏజన్సీ
స్పెషల్ ఏజంట్లు,
సుబేదారుపేట, నెల్లూరు.


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)